ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.10.2023 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యుత్ ఉత్పత్తిలో స్వావలంబన ద్వారానే ఏ దేశానికైనా రాష్ట్రానికైనా అభివృద్ధి అనేది సాధ్యపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. నిజామాబాద్ నుండి విద్యుత్, రైలు, ఆరోగ్యం వంటి ముఖ్యమైన రంగాల్లో సుమారు 8 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు.

2. సెస్సు ద్వారా వచ్చిన ఆదాయం దేశ వ్యాప్తంగా బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుందని, తద్వారా సామాన్యులకు ప్రయోజం చేకూరుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు,.

3. Electrons కదలికల గురించి కీలకమైన పరిశోధన చేసిన జర్మనీ , స్వీడన్, అమెరికాకి చెందిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటించారు.

4. చైనాలోని Hangzhouలో జరుగుతున్న 19 వ ఆసియా క్రీడలలో భారత్ ఈవేళ పదవ రోజున 5 పతకాలు సాధించింది. ఇంత వరకు 14 బంగారు పతకాలతో సహా మొత్తం 65 పతకాలు లభించాయి.

PM: విద్యుత్ ఉత్పత్తిలో స్వావలంబన ద్వారానే ఏ దేశానికైనా రాష్ట్రానికైనా ఆభివృద్ధి అనేది సాధ్యపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి వల్ల జీవితంలో , వ్యాపారంలో వెసులుబాటు , తద్వారా ఆభివృద్ధి జరుగుతాయని ఆయన చెప్పారు. ఈరోజు నిజామాబాద్ లో జరిగిన ఇందూర్ ప్రజా గర్జన సభలో మాట్లాడుతు ప్రధానమంత్రి....తెలంగాణ ఇంధనం అవసరాలు తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఎంతో మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో ప్రజల సంపదను ఒకే కుటుంబం దోచుకుంటుందని, అలాంటి కుటుంబానికి మరోసారి అవకాశం ఇవ్వద్దని ప్రధానమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు ఆమోదంతో భవిష్యత్తులో మరింత మహిళా శక్తిని చూడవచ్చని అన్నారు. ఓట్ల రూపంలో బిజెపిని ఆశీర్వదించాలని తెలంగాణలోని తల్లులు , సోదరీమణులను కోరారు. ఈసారి తెలంగాణ బీఆర్ఎస్ ఓటమి ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలో అత్యాధునిక సూపర్ థర్మల్ పవర్ మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చిందని , రెండవ యూనిట్ ను త్వరలో ప్రారంభిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ఈరోజు నిజామాబాద్ నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన తర్వాత మాట్లాడుతూ మోదీ... NTPC తో తెలంగాణ ప్రజలకు 4 వేల మెగా వాట్ల విద్యుత్ అందుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు బీబీనగర్ లో ఎయిమ్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిజామాబాద్ నుండి విద్యుత్, రైలు, ఆరోగ్యం వంటి ముఖ్యమైన రంగాల్లో సుమారు 8 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. NTPC కి చెందిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ మొదటి దశ 8 వందల మెగా వాట్ల యూనిట్ ను మోదీ దేశానికి అంకితం చేశారు. దీనివల్ల తక్కువ ధరకే విద్యుత్ ను రాష్ట్రానికి అందించడంతో పాటు ఆర్థికాభివృద్ధికి కూడా ఊతమిస్తుంది. దేశంలోని అత్యంత పర్యావరణ అనుకూల పవర్ స్టేషన్లలో ఇది కూడా ఒకటి. మనోహరాబాద్, సిద్దిపేటలను కలిపే కొత్త రైల్వే లైన్ , ధర్మాబాద్, మనోహరాబాద్, మహబూబ్ నగర్, కర్నూల్ మధ్య విద్యుద్దీకరించిన ప్రాజెక్టుతో సహా వివిధ రైలు ప్రాజెక్టులను మోదీ

దేశానికి అంకితం చేశారు. 76 కిలో మీటర్ల పొడవైన మనోహరాబాద్, సిద్దిపేట రైలు మార్గం ఈ ప్రాంతంలో సామాజిక , ఆర్థికాభివృద్ధికి ముఖ్యంగా మెదక్ , సిద్దిపేట జిల్లాల్లో అభివృద్ధికి దోహదపడుతుంది. ధర్మాబాద్ , మనోహరాబాద్ , మహబూబ్ నగర్ , కర్నూల్ మధ్య విద్యుద్దీకరణ ప్రాజెక్ట్, రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాంతంలో పర్యావరణ అనుకూల రైలు రవాణాకు దారి తీస్తుంది. ఈ ప్రాంతంలో స్థానికి రైలు ప్రాయణికులకు ప్రయోజనం చేకూర్చేలా సిద్దిపేట , సికింద్రాబాద్ , సిద్దిపేట రైలు సర్వీస్ ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ మిషన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 20 క్రిటికల్ కేర్ బ్లాక్ ( CCB) లకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని 20 జిల్లా కేంద్రాల్లో ఈ CCB లను నిర్మిస్తారు. ఇవి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా స్థాయి క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయలను పెంచి రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి. కేంద్ర మంత్రి , రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతు... మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా కరెంట్ కొరత లేదని అన్నారు. ప్రధానమంత్రి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు , పసుపు రైతులు తరలివచ్చారు. వేదిక వద్ద రైతుల కోసం ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు.

**SDP**

**NIRMALA:** సెస్సు ద్వారా వచ్చిన ఆదాయం దేశ వ్యాప్తంగా బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుందని, తద్వారా సామాన్యులకు ప్రయోజం చేకూరుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు , కొయంబత్తూరులో ఒక కార్యక్రమంలో మాట్లాడుతు ఆర్థిక మంత్రి.... టాక్స్ రెవెన్యూలో రాష్ట్ర ప్రభుత్వాలకు వాటా ఇస్తుండగా - సెస్ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆర్థిక అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తారని చెప్పారు.

**NSD**

ECI: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధతను పూర్తి స్థాయిలో భారత ఎన్నికల సంఘం అంచనా వేయడం ప్రారంభించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల కమీషన్ బృందం - వివిధ రాజకీయ పార్టీలు ప్రస్తావించిన అంశాలు , సమస్యలను పరిశీలించింది. బీజేపీ , బీఆర్ఎస్, కాంగ్రెస్, ఆప్, సీపీఐఎం బీఎస్పీ , ఎంఐఎం తదితర పార్టీల ప్రతినిధులతో ఈసీ బృందం సమావేశమైంది. ఎన్నికల కమిషనర్లు అనుప్ చంద్ర పాండే, అరుణ్ గోయెల్‌తో పాటు ఈసీ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. రాజకీయ పార్టీలు క్లీన్ ఓటరు జాబితాలను ప్రస్తావిస్తూ... గత ఎన్నికల సమయంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. బీజేపీ , కాంగ్రెస్, ఆప్, నేషనల్ పీపుల్స్ పార్టీ సహా ఆరు జాతీయ పార్టీలు , బీఆర్ఎస్, టీడీపీ, ఎంఐఎం సహా నాలుగు ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు ఈసీని కలిశారు. ఎన్నికల కమీషన్ అధికారులు ఈ సాయంత్రం 20కి పైగా ఎన్ ఫోర్స్ మెంట్ సంస్థలను కలుసుకుని , రేపు జిల్లా కలెక్టర్లు , ఎస్పీలతో సమావేశం అవుతుంది.

**MSL**

**BJP-WEST BENGAL:** పశ్చిమ బెంగాల్లో కేంద్ర నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపణలపై సిబిఐ చేత దర్యాప్తు జరిపించాలని భారతీయ జనతా పార్టీ ఈరోజు డిమాండ్ చేస్తుంది న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ నాయకుడు రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు సువేందో అధికారి తృణమూల్ కాంగ్రెస్ కి చెందిన వేలాదిమంది గ్రామ సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వేలాదికోట్ల రూపాయల మేరకు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ అవినీతి జరిగిందని ఆయన అన్నారు పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఆరు లక్షల కోట్ల రూపాయల మేరకు అప్పుల్లో మునిగి ఉందని రాష్ట్రంలో రెండు కోట్ల మంది నిరుద్యోగ యువజనులు ఉన్నారని ఆయన ఆరోపించారు గత 12 ఏళ్లలో కొత్త పరిశ్రమ కొత్త విమానాశ్రయం సముద్ర రేవు వంటి వాటి నిర్మాణం జరగలేదని ఏ పరిశ్రమ ఏర్పాటు కాలేదని

ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్లో వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణ లేదని ఆయన చెప్పారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిధుల విడుదల జరగలేదంటూ తృణమూల్ కాంగ్రెస్ నాయకులు నిరసన ప్రదర్శన చేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఇది కేవలం ఒక తప్పుడు ప్రచారం అని విమర్శించారు.

**NSD**

**EARTHQUAKE:** దేశంలో ఉత్తర ప్రాంతాల్లో ఈ రోజు భూమి కంపించింది. నేపాల్ లో ఈ రోజు 4.6, 6.2 తీవ్రత తో రెండు భూకంపాలు వచ్చిన దరిమిలా దేశ రాజధాని ఢిల్లీతో సహా ఉత్తరాదిలో ప్రకంపనలు నమోదయ్యాయి. భూ ప్రకంపన కేంద్రం నేపాల్ లో భూమిలో 5 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు National Centre for Seismology తెలియచేసింది. మొదటి భూకంపం ఈ మధ్యాహ్నం 2:25కి, రెండోది 2:51కి వచ్చాయి. అయితే ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగినట్లు వార్తలందలేదు.

**AMAZON-DOLPHINS:** బ్రెజిల్ లో అమెజాన్ నది ఉపనదిలో గత వారం వందకి పైగా డాల్ఫిన్లు మరణించినట్లు తెలుస్తోంది. తీవ్రమైన అనావృష్టి పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఈ డాల్ఫిన్లు మరణించి ఉండవచ్చునని నదిలో నీటి ఉష్ణోగ్రత అధికంగా ఉంటే మరిన్ని త్వరలో మరణించే ప్రమాదం ఉందని నిపుణులు తెలియచేశారు. గురువారం నాడు 70కి పైగా డాల్ఫిన్ మృతదేహాలు నదిలో తెలియాడుతున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో ఉండే ఉష్ణోగ్రత కంటే పది డిగ్రీలు ఎక్కువగా నీటిలో ఉష్ణోగ్రత 39 డిగ్రీల మేరకు నమోదయిందని Lake Tefe's సరస్సులో అధిక ఉష్ణోగ్రత కారణంగా ఈ డాల్ఫిన్ లు మరణించాయని స్థానిక మీడియా వెల్లడించింది.

**NSD**

**NOBEL PRIZE-PHYSICS:** ఎలక్ట్రాన్స్ కదలికల గురించి కీలకమైన పరిశోధన చేసిన జర్మనీ, స్వీడన్, అమెరికాకి చెందిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో నోబెల్

బహుమతి ప్రకటించారు. Royal Swedish Academy of Sciences 2023 సంవత్సరానికి Physics Nobel Prize ను Pierre Agostini, Ferenc Krausz Anne L'Huillier అనే శాస్త్రవేత్తలకు ఇస్తున్నట్లు ఈ రోజు ప్రకటించింది. కాలంలో అతి సూక్ష్మ , తక్కువ కొలమానం అయిన attosecond వ్యవధిలో వెలుగును ప్రసారించి, electronics కదలికలను అధ్యయనం చేసేందుకు వారు ప్రయోగాలు జరిపారు. దీని వల్ల అణు పరిమాణంలో electrons మాలిక్యూల్స్ ని అధ్యయనం చేసేందుకు మానవాళికి కొత్త అవకాశాలు , కొత్త ఉపకరణాలు లభిస్తాయి అని నోబెల్ అకాడమీ పేర్కొంది. Pierre Agostini అమెరికాకి చెందిన వారు కాగా, Ferenc Krausz జర్మనీకి Anne L'Huillier స్వీడన్ కి చెందిన భౌతిక శాస్త్రవేత్త. గతంలో సాధ్యంకాని అతి వేగవంతమైన ఈ ప్రక్రియపైన ఇప్పుడు ఈ శాస్త్రవేత్తలు పట్టు సాధించగలిగారు. భౌతిక శాస్త్ర రంగంలో విశిష్ట పరిశోధన చేసిన శాస్త్రవేత్తలకు Royal Swedish Academy of Sciences ప్రతి ఏడూ నోబెల్ పురస్కారాన్ని ప్రదానం చేస్తుంది.

**NSD**

**FUR. REV. ASIAN GAMES UPDATE:** చైనాలోని Hangzhouలో జరుగుతున్న 19 వ ఆసియా క్రీడలలో భారత్ ఈవేళ పదవ రోజున 5 పతకాలు సాధించింది. ఇంత వరకు 14 బంగారు పతకాలతో సహా మొత్తం 65 పతకాలు లభించాయి. ఈరోజు భారత్ ఒక బంగారు , ఒక వెండి , మూడు కాంస్య పతకాలు గెలుచుకుంది. పతకాల పట్టికలో భారత్ ఇంకా 4వ స్థానంలో కొనసాగుతోంది,

**NSD**

**<u>NIRMALA;</u>** Union finance Minister Nirmala Sitharaman said that the revenue generated through CESS is used for multi purpose cooperative societies all over the country so that the common man is benefited. Speaking in a programme at Coimbatore the finance minister said that the tax revenue is shared with State governments and revenue earned from CESS is used for the development of economy.